1

నవతెలంగాణ

నల్లగొండ

గురువారం | అక్టోబర్19, 2023 | www.navatelangana.com

ఇంటింటికి కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం



నవతెలంగాణ: -నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ 1వ వార్డులో కాంగ్రెస్ నాయకులు బుధవారం ఇంటింటికి తిరిగి 6 పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగయ్య,రామకృష్ణ రెడ్డి,రంగారెడ్డి,ఉంగరాల శ్రీను,బాలాజీ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో నవతెలంగాణ పుస్తక ప్రదర్శన

నవతెలంగాణ-మిర్యాలగూడ



పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో యన్.యస్.పి క్యాంపస్ నందు గ్రంథాలయం ఎదురుగా నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ వారు పుస్తక ప్రదర్శన - అమ్మకాలు ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో చరిత్రలు, జీవిత చరిత్రలు, సాహిత్యం, బాలసాహిత్యం, వ్యక్తిత్వ వికాసం, లా పుస్తకాలు, అందుబాటులో ఉన్నాయి. పుస్తక మిత్ర కార్డ్ తీసుకున్న వారికి నవతెలంగాణ, ప్రజాశక్తి ప్రచురణలపై 30% రాయితీ లభిస్తుంది.ఉదయం ఐదు గంటల నుంచి సాయంత్రం ఎనిమిది గంటల వరకు సందర్శించవచ్చు. ఈ నెల 21 వరకు పుస్తక ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు ఈ అవకాశాన్ని పాఠకులు వినియోగించుకోవాలని కోరారు మరిన్ని వివరాల కోసం 9490619735 కు సంప్రదించాలని కోరారు.



ఆర్టీసీని ప్రగతి పథంలో నడిపించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పురస్కారాలు పొందిన వారు మరింత ఉత్సాహంతో ఆర్టీసీని ప్రగతి పథంలో నడిపించాలని స్థానిక ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక ఆర్టీసి డిపో ఆవరణలో జరిగిన ప్రగతి చక్ర పురస్కారాల ప్రదానోత్సవంలో ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో బడికి వెళ్లి చదువుకుని గ్రూప్ -1 హోదాకు రాగలిగానని తెలిఆపరు.. ప్రతి ఒక్కరూ ఆర్టీసీబస్సులో క్షేమంగా, భద్రంగా గమ్యం చేరుకుని ఆర్టీసీని బలోపేతం చేయాలని కోరారు. సెప్టెంబర్ మాసం ప్రగతి చక్రాల పురస్కారాలను అంద జేస్తున్నామని డిపో మేనేజర్ బొద్దు పాల్ తెలిపారు. పలువురు కండక్టర్లు, డ్రైవర్లు, కార్మికులు మహిళా కండక్టర్లను ప్రశంసా పత్రాలు, నగదు ప్రోత్సాహకాలను ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సంధ్యారాణి, ఎంఎఫ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు..

ఈవో నవీన్ కుమార్ దంపతుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

దేవి నవరాత్రుల్లో భాగంగా మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరి కొండ నవీన్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాంబాబు శర్మ ప్రత్యేకంగా హెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పోతుల పాటి రా మలింగేశ్వర శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థులు చిన్నతనం నుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. పట్టణంలోని కలాల్ వాడకు చెందిన నక్క మహేష్ ఇండియన్ నావీ లోని ఆగ్నివీర్ కు ఎంపికైన సందర్భంగా విద్యార్థి మహేష్ ను అభినందించి ఘనంగా సన్మానించారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల ఆసక్తితో ఇష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు,పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, సాయిరాం, రాంబాబు యాదవ్ నక్క శ్రీనివాస్ -ధనమ్మ, బంటు శ్రీనివాస్, శ్యామ్, గువ్వల శ్రీను, వెంకన్న, ఆదిలక్ష్మి, ఎల్లమ్మ, లక్ష్మమ్మ, అరుణ, ధనమ్మ, చిట్టెమ్మ, ఈదయ్య, ప్రమీల, పద్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు

శ్రీ మహాలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

నవతెలంగాణ -చిట్యాల టౌన్

చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుచున్నాయి. బుధవారం అమ్మవారు గులాబీ రంగు వస్త్రధారణలో శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి చక్కెర పొంగలిని నైవేద్యంగా సమర్పించారు. విజయవాడ కనకదుర్గ పాదాల వద్ద ఉంచిన లక్ష్మీదేవి ప్రతిమలను గంగు కృష్ణచైతన్య, లావణ్య దంపతుల సహకారంతో గంగు భానుమూర్తి జ్ఞాపకార్థం మహిళలకు బహూకరించారు. పూజారి దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యతంలో కుంకుమార్చన, ఇతర పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ మహేంద్ర కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి తో పాటు మహిళా భక్తులు శీలా అనిత, పందిరి గీత, వేలుపల్లి సంధ్యా రాణి, చందా నాగలక్ష్మి, దేవి, తేరటుపల్లి శిరీష, జెల్లా మహిత, శివకోటి శ్రీలక్ష్మి, మేడిశెట్టి ఝాన్సీ, పరమేశ్వరి, బూరుగు ఉషా, కేమ మంజుల, వినీత, శారద, ఆలయ సిబ్బంది మల్లారెడ్డి, తీగల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధికి సహాయం

నవతెలంగాణ - నాంపల్లి

ఉభయ తెలుగు రాష్ట్రాలలో నిస్సహాయ స్థితిలో ఉన్న వికలాంగులకు స్వయం ఉపాధి కల్పించి, చేయూత ఇవ్వాలనే ఏకైక లక్ష్యంతో హైదరాబాదులో నూతనంగా ఏర్పాటైన స్వచ్ఛంద దివ్యంగ సేవసంస్థ ఆధ్వర్యంలో మొదటి సేవా కార్యక్రమాన్ని నల్గొండ జిల్లాలో తల పెట్టింది . విష్ణుభట్ల లక్ష్మీ నరసింహం మూర్తి ఆర్థిక సహకారంతో లక్షా ముప్పై వేల రూపాయల వ్యయంతో నల్గొండ జిల్లా



నాంపల్లి మండలం రెవల్లి గ్రామంలో దివ్యాంగుడైన లాలయ్య కి స్వయం ఉపాధి లో భాగంగా కిరాణా షాపుని పెట్టించారు.. ఈ షాపుని తెలంగాణ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డా. కంచుకట్ల సుభాష్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి బుధవారం ప్రారంభించారు. దివ్యాంగుల కుటుంబాలకు ఉపాధి కల్పించడం ద్వారా వారు స్వయం కృషి తో ఎదగడానికి అవకాశం కల్పించిన వారం అవుతామని సంస్థ సమన్వయకర్త డా.రఘు ఆరికపూడి తెలియజేశారు. సంస్థ ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసింహం కోట గారి ఆలోచనని , రెండు తెలుగు రాష్ట్రాలలో కార్యరూపంలో వుంచడానికి కృషి చేస్తున్నామని సంస్థ సమన్వయకర్త రఘు ఆరికపూడి అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు దయ్యాల మహేష్ , లాలయ్య పాల్గొన్నారు.

జయవీర్ గెలుపుకోసం శ్రీవారిని దర్శించుకున్న హాలియాపట్టణ ఓబీసీ వాసులు

నవతెలంగాణ -హాలియా



నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుందూరు జయవీర్ గెలుపు కోసం బుధవారం ఉదయం హాలియా పట్టణ ఓబీసీ వాసులు తిరుమల తిరుపతి దేవస్థానం. వరకు పాదయాత్రగా చేరుకొని మోకాల పర్వతం వద్ద మోకాళ్లపై నడిచి స్వామి వారిని దర్శించుకున్నారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ ఓబిసి అధ్యక్షులు కుకుడాల ఆంజనేయులు మాట్లాడుతూ నాగార్జున సాగర్ నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన కుందూరు జయవీర్ అఖండ మెజారిటీతో గెలిచి, నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందాలని శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నమన్నారు. ఆయనపాటు కాంగ్రెస్ నాయకులు నామని సుధాకర్, రమణారెడ్డి ఉన్నారు.

సీపీఐ(ఎం)కు బొడిస సత్తయ్య సేవలు మరువలేనివి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బోడిస సత్తయ్య పార్టీ బలోపేతం కోసం చేసిన సేవలు మరువలేనివని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం మునుగోడు మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బోడిస సత్తయ్య సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల ఆశయాల కోసం పోరాటాలు నిర్వహించాలన్నారు. మునుగోడు మండలం కొరటికల్ గ్రామంలో 1995 నుండి సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా, మండల కమిటీ సభ్యునిగా, రైతు సంఘం మండల నాయకునిగా పేద ప్రజల కోసం ఎనలేని కృషి చేశారన్నారు. కూలీల కోసం, పేద రైతుల కోసం గ్రామస్థాయిలో జరిగిన గ్రామసభలలో పేద ప్రజల సమస్యల పైన అధికారులను నిలదీసేవారన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలోచండూరు మండల కార్యదర్శిమోగుదాల వెంకటేశం, సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, మునుగోడు మండల నాయకులువ్యాస రాణి శ్రీను,పగడాల కాంతయ్య, వేముల లింగస్వామి, యాట రాజు, నడిపల్లి రమేష్, బొడ్డుపల్లి యాదయ్య దొండ వెంకన్న, బి నరసింహతదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

• పండగపూట పస్తులతో ఉంచొద్దు

• సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

రాష్ట్రంలో అతిపెద్ద పండుగ అయిన దసరా పండుగ పూట గ్రామపంచాయతీ కార్మికుల్ని పస్తులు ఉంచకుండా పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు ఏడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే ఇప్పించాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్, డీపీఓలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 844 గ్రామపంచాయతీలలో సుమారు 3200 మంది కార్మికులు వివిధ రకాల పనులు చేస్తున్నారని వీరిలో 90 శాతం పైగా పేద, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల వారే ఉన్నారన్నారు. గ్రామ పంచాయతీలలో అనేక కష్టనష్టాలకు ఓర్చి పనిచేస్తున్న వీరికి ఇచ్చే వేతనాలు తక్కువే అని అవి కూడా ఆరేడు నెలలుగా పెండింగ్‌లో ఉండడంతో అప్పులు సప్పులు చేసి బ్రతకాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దసరాపండుగ రోజున



పస్తులుండే పరిస్థితి వచ్చిందని అందుకే జిల్లా కలెక్టర్, డిపిఓ జోక్యం చేసుకొని కార్మికులకు వేతనాలు ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దండం పల్లి సత్తయ్య, యూనియన్ జిల్లా నాయకులు ఇరిగి ఎల్లేష్, సురేష్, శ్రీకాంత్, నరేష్ ఉన్నారు.

గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసాం

• ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు

నవతెలంగాణ-దామరచర్ల

మండలంలోని గ్రామాల సమగ్రాభివృద్ధితోపాటు గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందని మిర్యాలగూడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్. భాస్కర్ రావు అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రగతి యాత్రను మండలం లోని కేశవాపురం, రామోజీ తండా, లావూరి భిక్య తండా, నునావత్ తండా తదితర గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ప్రగతి యాత్రను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోనే గిరిజన లంబాడా తండాలు అత్యధికంగా దామరచర్ల మండలంలో ఉన్నాయని, తండాలను గ్రామా పంచాయితులుగా అప్ గ్రేడ్ చేసి అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తనకు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ బైరం బుచ్చయ్య,



ఎంపీపీ నందిని రవితేజ, జెడ్పీటీసీ ఆంగోతు లలిత హాతీరాం, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దారగాని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

నల్గొండ మండలం దొనకల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి హస్తం గూటికి చేరారు. బుధవారం నల్లగొండలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య సమక్షంలో 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి హస్తం కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దొనకల్ గ్రామ మాజీ సర్పంచ్ అయ్యాడపు ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నల్లగొండ మున్సిపాలిటీ నుండి మరో ఇద్దరు...

నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బాగోని రమేష్ గౌడ్ తో పాటు పలుకు కౌన్సిలర్లు మంగళవారం బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా బుధవారం మరో ఇద్దరు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాదులో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసిన పట్టణ 38వ వార్డు కౌన్సిలర్ బోయినపల్లి శ్రీనివాస్, 44వ వార్డ్ కౌన్సిలర్ కాజా సమీ లు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారికి హస్తం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇదిలా ఉంటే నలగొండ నియోజకవర్గానికి సంబంధించి మరి కొంతమంది ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని సమాచారం. నల్లగొండ మున్సిపల్ కౌన్సిలర్లు ఒక్కొక్కరిగా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో చివరిగా ఎటువైపు దారితీస్తుందోని పలువురు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

నోముల భగత్ అత్యధిక మెజారిటీతో గెలుపు ఖాయం

• కర్ణ బ్రహ్మానందరెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

బీఆర్ఎస్ చేసిన అభివృద్ధే నోముల భగత్ ను ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.బుధవారం నాడు నందికొండ మున్సిపాలిటీ లోని హిల్ కాలనీ ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజలకు అందించడంలో కేసీఆర్ ప్రభుత్వం ముందుందన్నారు. నందికొండ మున్సిపాలిటీలోని ప్రజలకు 58,59 జీవో కింద ఇండ్ల పట్టాల క్రమబద్ధీకరణ,రోడ్లు పట్టణ అభివృద్ధి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అన్నీ కూడా అన్ని వర్గాల ప్రజలకు అందిస్తుండడంతో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ గెలిపిస్తారన్నారు. ఈ సమావేశంలో రావులపాటి లింగయ్య వెంకటయ్య స్వామి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

మేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ:-నాగార్జునసాగర్

తిరుమలగిరి సాగర్ మండలంలోని జమ్మనకోట గ్రామంలో నూతనంగా నిర్మించిన మేరమ్మ తల్లి ఆలయంలో తండా వాసులు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా పూజలు నిర్వహించి బుధవారం మేరమ్మ తల్లి,సంత్ సేవాలాల్ విగ్రహం ప్రతిష్ఠాపన చేశారు.అనంతరం విద్యుత్ శాఖ ఏడిఈ వడిత్య రాములు నాయక్ ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వడిత్య భాను నాయక్,గణపతి,మెగ్యా నాయక్,లాలు నాయక్,వాల్యా నాయక్,పుల్యా నాయక్ మరియు జమ్మనకోట యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- కట్టంగూరు

మండలంలోని ఐటిపాముల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించ కుండా కొనుగోలు కేంద్రం వద్దకు తెచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, డిసిఓ కిరణ్ కుమార్, డిఆర్ డి ఓ పి డి కాళిందిని, పౌరసరఫరాల శాఖ డిటి రాచకొండ జ్యోతి, ఎంపీడీవో పోరెల్ల సునీత, ఏపిఎం వినోద, సీసీలు శంకర్, మట్టయ్య ఉన్నారు.



సత్తిరెడ్డి మృతి

నవతెలంగాణ- నాంపల్లి

నాంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంచైర్మెన్ గట్టుపల్లి నర్సిరెడ్డి తండ్రి గట్టుపల్లి సత్తిరెడ్డి (80) మంగళవారం సాయంత్రం మృతిచెందాడు. ఆయన భౌతికకాయాన్ని బుధవారం బీజేపీ జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మండల అధ్యక్షుడు పూల వెంకటయ్య, కత్తి రవీందర్ రెడ్డి, పెద్దిరెడ్డి సంజీవ రెడ్డి, ఏరెడ్ల నారాయణా రెడ్డి, సంజీవరెడ్డి, సుధాకర్ రెడ్డి సందర్శించారు.పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సత్తిరెడ్డి స్వగ్రామం మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన లక్ష్మణపురంలో అంత్యక్రియలు నిర్వహించారు.

చిలుములకు కళారత్న జాతీయ పురస్కారం

నవతెలంగాణ - నార్కట్‌పల్లి



మండల పరిధిలోని నక్కలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ,కవి,రచయిత ,ప్రభుత్వ ఉపాధ్యాయులు, పుడమి సాహితీ వేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డిని కళారత్న జాతీయ పురస్కారం వరించింది.గ్లోబల్ క్రియేటీవ్ ఆర్ట్స్ అకాడమి-అమెరికా,ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా, అంతర్జాతీయ శ్రీ శ్రీ కళా వేదిక, మహారాష్ట్ర తెలుగు అసోసియేషన్, తమిళనాడు తెలుగు అసోసియేషన్ ,పాండిచ్చెరి తెలుగు అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ తెలుగు అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో బుధవారం ఢిల్లీ తెలుగు కళా దర్బార్ పేరునా నిర్వహించిన సాహితీ సమ్మాన్ - ప్రతిభా పురస్కార్ - కళారత్న - జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో చిలుములను రూ.10116/నగదు, శాలువా,జ్ఞాపిక,ప్రశాంస పత్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ ఆర్. ఎస్ ప్రధాన భారత కమీషనర్,కస్టమ్స్ , ప్రభుత్వం,న్యూఢిల్లీ యస్.కె.రహమాన్ దక్షిణ భారత సాహితీ సంస్థల ప్రతినిధులు డా.అశోక్ కంటె,డా. గూటం స్వామి,డా.అద్దంకి రాజా యోనా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలకవులు,కళాకారులు,ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు బాల్ రెడ్డికి అభినందనలు శుభాకాంక్షలు తెలిజేయారు..



డాన్‌బోస్కో కళాశాలలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ - చండూరు

స్థానిక డాన్‌బోస్కో జూనియర్ కళాశాలో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఫాదర్ బాలశౌరి రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో బతుకమ్మ పండుగ ఎంతో విశిష్టమైందని , బతుకమ్మ పండుగ ప్రకృతితో ముడిపడి ఉన్నదని తెలిపారు. ప్రకృతి లోని పుష్పాలను దైవంగా కొలవడం, పర్యావరణంలోని దైవాన్ని సూచిస్తుందని తెలిపారు. ఈ బతుకమ్మ తెలంగాణ తెలుగు ప్రజలందరకు సంతోషాలను ప్రసాదించాలని, జీవితాలు ఆనందంగా ఉండాలని ఆకాక్షించారు. . విద్యార్థులు బతుకమ్మ పాటలతో ఆనందంగా నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్య క్రమంలో అధ్యాపకులు రమేష్, వినోద్ కుమార్, శ్రీనివాస్, క్రిష్ణయ్య, మహమూద్, కిరణ్ కుమార్, అనిత మాధురి, సోమేశ్వరి పాల్గొన్నారు.

నాంపల్లి : తెలంగాణ ఆడపడుచుల ప్రతిష్టాత్మక పండుగ అయిన బతుకమ్మ సంబరాలను బుధవారం నాంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ గంధం మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా అధ్యాపకులు విద్యార్థులతో కలిసి ఒక్కొక్క పువ్వును పేర్చి అందమైన బతుకమ్మలను తయారు చేశారు. పూల పండుగ అయిన బతుకమ్మ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి ఆటపాటలు, కోలాటాల మధ్య బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గంధం మోహన్ రావు, అధ్యాపకులు వెంకన్న, రజినీకాంత్, శ్రీనివాస్, సృజన్ కుమార్, సురేష్, ముత్యాలు, శిరీష, శైలజ, సమత, రజియా,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మూడు వార్డుల్లో కొనసాగిన ప్రచారం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మూడవరోజు ఎన్నికల ప్రచారం బుధవారం నల్లగొండ పట్టణంలోని 19, 18, 40 వ వార్డులలో కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ తనను మళ్ళీ నల్లగొండ నియోజకవర్గ సేవకుడిగా, రక్షకుడుగా, ఆశీర్వదించాలనికోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కార్యదర్శి స్థానిక నాయకుడు సంధినేని జనార్ధన్ రావు, 18వ వార్డ్ ఇన్‌చార్జ్ సింగల్ విండో చైర్మెన్ ఆలకుంట నాగరత్నం రాజు, రాష్ట్ర కల్లు గీత కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ కటికం సత్తయ్య గౌడ్, మాజీ ఆర్వో. మాలే శరణ్య రెడ్డి, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ, వీరచారి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పారదర్శకంగా చేయాలి

• 13వ విడత సామాజిక తనిఖీలో డీఆర్‌డీఓ

నవతెలంగాణ -మునుగోడు

గ్రామాలలో చేపట్టే ఉపాధి హామీ పనులను పారదర్శకంగా చేయాలి అని డిఆర్డిఓ కాలిందిని ఉపాధి హామీ సిబ్బందికి , పంచాయతీ రాజ్ కార్యదర్శులకు సూచించారు . మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 13వ విడత సామాజిక తనిఖీ లో ప్రజా వేదిక కి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఉపాధి హామీ పనులలో అవకత వకలు జరిగినట్లు అయితే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు . ఈ సమా వేశంలో ప్రొసీడింగ్ ఆఫీసర్ గా అదనపు డి ఆర్ డి ఓ నవీన్ కుమార్, వై. ఉపేందర్ రెడ్డి, స్థానిక ఎంపీడీవో ఆర్ భాస్కర్ , ఎంపీఓ కే.సుమలత, ఏపీవో సీనయ్య, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సోషల్ ఆడిట్ బృందం పాల్గొన్నారు .



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
గురువారం | అక్టోబర్ 19. 2023 | www.navatelangana.com

దళారులను నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-పెన్ పహాడ్



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఏపీఎం అజయ్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని మహ్మదాపురం, అనాజీపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రభుత్వ సూచనల ప్రకారం తేమ, చెత్త, మట్టిలేని నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ సైదులు, వివికేలు ధనలక్ష్మి, విజయ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా సాగుతున్న కబడ్డీ పోటీలు



నవతెలంగాణ-మోతే

దసరా పండుగ పురస్కరించుకొని మండల పరిధిలోని నామవరం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న కబడ్డీ ఆటలు రసవత్తంగా సాగుతున్నాయి లీగ్ మ్యాచ్ లోకి కల్లూరు నడిగూడెం వచ్చాయి ఈ కార్యక్రమంలో నిర్వాకులు పాల్గొన్నారు

బ్యాంకు లావాదేవీలపై ప్రత్యేక నిఘా

- డిజిటల్ బ్యాంకింగ్ లావాదేవీల పై ఇంటిలిజెన్స్ కమిటీ డేగ కన్ను
- బ్యాంకు లావాదేవీల పరిశీలనకు ప్రత్యేక సెల్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



బ్యాంకు లావాదేవీలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలో ఎస్పీ రాహుల్ హెగ్డే బికేతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ బ్యాంకింగ్ లావాదేవీల పై ప్రత్యేకంగా పెట్టాలని ఎల్డీఎం బాపూజీకి తెలిపారు కలెక్టరేట్లో డిజిటల్ లావాదేవీల పరిశీలనకై ఎస్బిఐ కెనరా బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఏపీజీవీబీల బ్యాంకులకు సంబంధించిన సిబ్బందితో కలెక్టరేట్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. బ్యాంకు ఖాతాలలో ఏదైనా అధిక మొత్తంలో డబ్బులు డిపాజిట్ చేయడం కానీ ఇతర ఖాతాలకు ట్రాన్స్ఫర్ చేయడం కానీ జరిగినచో ఎమ్మటే వివరాలు జిల్లా ఎన్నికల అధికారికి తెలపాలని ఎల్ డి ఎం బాపూజీకి తెలిపారు కమర్షియల్ ట్యాక్స్ అధికారులు ఇసిఐ తేలిపిన 25 రకాల వస్తువులు పై జీఎస్టి చెల్లించి, బిల్లు కూడా ఉండి, పెద్ద మొత్తంలో వస్తువులను రవాణా చేస్తున్నట్లయితే తనిఖీ చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారికి తెలుపవలసిందిగా అధికారులకు సూచించారు. కమర్షియల్ టార్స్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఇన్కమ్ టాక్స్ అధికారులు పట్టణంలో అనుమానం ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక రైలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఏడు ఇంటర్ పోస్టు చెక్పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని చెక్ పోస్ట్ వద్ద పోలీస్, రెవెన్యూ ఎక్సైజ్ ,ఫారెస్ట్ అధికారులు 24 గంటలు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్. ఎ.వేంకట రెడ్డి ,అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డిసిఓ శ్రీధర్, సిటిఓ యాదగిరి ,ఎక్సైజ్ సి ఐ,ఎల్ డి ఎం బాపూజీ ,ఎంసీఎంసీ నోడల్ అధికారి డీఎఫ్ఓ సతీష్ కుమార్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ ప్రాంత బిడ్డను ఒక్కసారి ఆశీర్వదించండి

- పక్క నియోజకవర్గం నాయకులను తరిమికొట్టండి
- పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి
- కాంగ్రెస్ లో భారీగా చేరికలు

నవతెలంగాణ-చివ్వెంల



'ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన బిడ్డను, మీ ప్రాంతవాడిని, మీ సమస్యలపై అవగాహన ఉన్నవాడిని, మీ బిడ్డగా ఒక్కసారి నన్ను సూర్యాపేట ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా' అని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దురాజ్ పల్లి గ్రామంలో బీఆర్ఎస్, బీజేపీలనుండి 150 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరాయి. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గం నుండి మన ప్రాంతాన్ని పాలిస్తున్న నాయకులకు ఇక్కడి ప్రజలు బై బై చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు ఉపాధి, ఇండ్లు, కాలువల ద్వారా వ్యవసాయానికి ప్రాజెక్టుల ద్వారా నీరు లభించాయని తెలిపారు.ఎమ్మెల్యే గా దామోదర్ రెడ్డి ఉన్నపుడు, కాంగ్రెస్ హయాంలోనే సూర్యాపేట నియోజకవర్గంలో పేదలకు ఇండ్లు, సంక్షేమ పథకాలు అందాయన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ అవినీతి కుంభకోణంలో మునిగిపోయి ఉందని, కాంగ్రెస్ పార్టీ సంక్షేమం వైపు ఉందని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు అన్ని మంత్రి జగదీశ్‌రెడ్డి అనుచరులు, బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే అందుతున్నాయని అన్నారు. రెండెకరాల భూమి ఉన్న మంత్రి జగదీశ్‌రెడ్డి 5 వేల కోట్లు ఎలా సంపాదించాడో ప్రజలకు చెప్పాలని అన్నారు. ప్రజల సొమ్మును దోచుకున్న మంత్రి మళ్లీ ప్రజల దగ్గరకు వచ్చి ఓట్లు అడగడానికి సిగ్గు ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడ సభలో సోనియా గాంధీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి పేద ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ పెద్దిరెడ్డి రాజా, కాంగ్రెస్ జిల్లా నాయకులు నంద్యాల నరేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గండికోట లక్ష్మయ్య, పల్స ఉపేందర్, సైదాఖాన్, గోదాల రంగారెడ్డి, మాజీ సర్పంచ్ ధారవత్ రవి, పటేల్ శ్రీధర్ రెడ్డి, వేముల చిన్నా, ఎల్కా నర్సిరెడ్డి, వెంకన్న, జానయ్యతదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ మండల కార్యాలయాన్ని ప్రారంభించిన వట్టె జానయ్య

నవతెలంగాణ-చివ్వేంల



మండలంలోని బీబీ గూడెం గ్రామంలో బుధవారం బీఎస్పీ నూతన కార్యాలయం ను ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో ప్రతి మండలం పాత్ర కీలకమని తెలిపారు. విస్తృతస్థాయిలో సూర్యాపేట నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ సూర్యాపేట నియోజకవర్గం నుండి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుంకరబోయిన రాజు, మండల ఇన్చార్జ్ సురేష్ యాదవ్, ఆఫీస్ ఇన్‌చార్జ్ సైదులు యాదవ్, నాగయ్య యాదవ్, మధు, వెంకటేష్, నాగరాజు యాదవ్, గ్రామ ప్రజలు పార్టీ శ్రేయోభిలాషులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వట్టె జానయ్య పూజలు:

కొండల రాయని గూడెం గ్రామంలో(మున్సిపాలిటీ 3 వార్డు)లో బుధవారం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ దుర్గా దేవిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సుంకర బోయిన రాజు,గడ్డం కిరణ్,బొమ్మ వెంకన్న ,అల్లి లింగరాజు, బొమ్మ లింగరాజు, అల్లి సైదులు, మోర సైదులు, సుంకరబోయిన వెంకన్న, వడ్డేపల్లి అశోక్, యాదాసు గురుయ్య, జక్కులు, యాదాసు శుభయ్య, గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరికలు

సూర్యాపేట మండల పరిధిలోని ఆరెగూడెం, పిల్లలమర్రి, గాంధీనగర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బీఎస్పీలో చేరారు.ఆరె గూడెం బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆవు దొడ్డి మహేష్ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజన రాజ్య స్థాపనకు బహుజన బిడ్డలు అంతా ఏకం కావాలని సూర్యాపేట నియోజకవర్గం నుండి బహుజన రాజ్యాధికారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన శ్రీశైలం,మోదాల జానయ్య, పిల్లలమర్రి ,ఆరెగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'బతుకమ్మ నడుమ ఓ సూపు చూసి పోరాదే పాట"

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



సూర్యాపేట మండలం పరిధిలోని కుప్పిరెడ్డి గూడెం గ్రామంలోని అబ్బాయి ఆదిమల్ల సంతోష్ చేసిన పల్లెటూరి పాట ఓ సూపు చూసి పోరాదే 28న సింగర్ చిట్టి యూట్యూబ్ ఛానల్ లో రాబోతున్న సందర్భంగా ఆ ఊరు గ్రామస్థులు ప్రేమతో అతనికి సపోర్ట్ చేస్తూ బతుకమ్మ వేసి ప్రేమని వ్యక్తపరిచారు. 28వ తారీకున సాయంత్రం 4 గంటలకకు సింగర్ చిట్టి యూట్యూబ్ ఛానల్ లో వచ్చే ఈ పాటను చూసి ప్రతి ఒక్కరు సపోర్ట్ చేయాలని ఆ ఊరు గ్రామస్థులు కోరారు.ఈ పాటకు పనిచేసిన డైరెక్టర్ ఆదిమళ్ళ సంతోష్ , హీరో చిట్టి బాబు, హీరోయిన్ నీతు క్వీన్ , కెమెరామన్ అరుణ్ జాగటి, ఎడిటర్ మోజేష్ కొలుగురి , మ్యూజిక్ డైరెక్టర్ నవీన్ జె . తదితరులు పాల్గొన్నారు.

బోధకాల వ్యాధిపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామంలో చీదేళ్ళ పల్లె దవాఖాన కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్ ప్రియాంక ఆధ్వర్యంలో బోదకాలు వ్యాధి పట్ల బుధవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా బోధకాలు వ్యాధిగ్రస్తులకు వస్తువులను పంపిణీ చేశారు. అనంతరం ప్రియాంక మాట్లాడుతూ బోధ వ్యాధి సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాళ్ళ పరిశుభ్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, బోద వ్యాధిగ్రస్తులు పరిశుభ్ర పరచుకునే విధానాన్ని వివరించారు. వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తలు పాటించాలని, ప్రతి ఒక్కరూ అల్బెండజల్ మాత్రలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రేణుక, మాధవి, ఆశాలు రాణి, నాగమణి, వనజ, నీలవతి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ సమన్వయంతో పని చేయండి

- ఎస్పీ రాహుల్ హెగ్డే

నవతెలంగాణ- కోదాడరూరల్



ఎన్నికలవేళ సమన్వయంతో పని చేయలని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు.బుధవారం ఎన్నికల నిర్వహణలో భాగంగా పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే సందర్శించి ఎన్నికల నిర్వహణ, పోలీస్ స్టేషన్ ల భౌగోళిక విస్తీర్ణం పరిశీలించారు. గత ఎన్నికల అనుభవాలు దృష్టిలో ఉంచుకుని ఇతర శాఖల అధికారులతో సమన్వయంగా పని చేయాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై నిఘా ఉంచాలి అని ఆదేశించారు. అనంతరం ఈ నెల 29న జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభ, హెలిప్యాడ్ కు సంభందించిన భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో పోలీసు సిబ్బంది తో పాటుగా పారామిలటరీ సిబ్బంది విధుల్లో ఉంటారు అని, వీరికి సంభందించి బస చేసే వసతి పట్టణంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వసతుల కల్పనను ఎస్పీ పరిశీలించి లోపాలు లేకుండా, బయటనుండి వచ్చే సిబ్బందికి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.రామాపురం క్రాస్ రోడ్డు వద్ద అంతరాష్ట్ర చెక్ పోస్ట్ తనిఖీ చేశారు వాహనాల తనిఖీలు పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి తనిఖీలు పక్కాగా చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రలోభాలను అడ్డుకోవాలని ఆదేశించారు. విలువైన వస్తువులు, నగదు, ఆభరణాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, నార్కోటిక్ పదార్థాలు, అక్రమ మద్యం లాంటివి సీజ్ చేయాలని ఆదేశించారు. ఆంధ్ర నుండి తెలంగాణ రాష్ట్రానికి ముఖద్వారం కావున ఎన్నికల సంఘం సైతం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది కావున అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జీఎస్టీ అధికారులు, ఐటి అధికారులు నిభందనలు పాటించాలి అన్నారు.వారి వెంట డిఎస్పి ప్రకాష్, పట్టణ సీఐ రాము, రూరల్ సీఐ రామకృష్ణా రెడ్డి, ఎస్ ఐ లు యాదవేందర్, రామాంజనేయులు, సాయి ప్రశాంత్, రాంబాబు, సిబ్బంది ఉన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం 66వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

- సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు

నవతెలంగాణ-సూర్యాపేట



హైదరాబాదులోని సుందరయ్య కళానిలయం ఈనెల 20వ తేదీన జరిగే కల్లుగీత కార్మిక సంఘం 66వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక ప్రజాసంఘాల భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈనెల 19 న గ్రామాల లో జెండా ఆవిష్కరణలు, 20 న సుందరయ్య కళా నిలయం హైదరాబాదులో,ఈనెల 29 న జిల్లా కేంద్రంలోని 66వ వార్షికోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్నగర్ కేంద్రంలో నెలకొల్పాలని కోరారు. వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని, సేఫ్టీ మోకులు ఇవ్వాలని కోరారు. సొసైటీ ఎన్నికలు జరుపుకునే వారు 5000 రూపాయలు డిపాజిట్ చేయాలని నిబంధనం తీసివేయాలని పేర్కొన్నారు.

వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి



నవతెలంగాణ -చివ్వేంల

వికలాంగులకు పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే అంశాన్ని అన్ని రాజకీయ పార్టీలు వాటి అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. బుధవారం దురాజ్ పల్లి లోని లింగమంతుల స్వామి దేవస్థానం ఆవరణలో జరిగిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సూర్యాపేట జిల్లా ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లోనూ వికలాంగుల సంక్షేమానికి సంబంధించి ప్రకటన లేకపోవటం కాంగ్రెస్‌కు వికలాంగుల సమాజం పట్ల చిత్తశుద్ధి లేదు అనేది నిరూపించినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే వికలాంగుల సమాజంపై రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగుల సమాజానికి జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించడంతోపాటు వికలాంగులకు పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు అనుకూలంగా ఉన్నామని ప్రకటనను వాటి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ కొల్లూరి ఈదయ్య బాబు, జిల్లా నాయకులు మున్న మధు యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు తమ్మినబోయిన చిన్న వీరయ్య, కట్టేకోల ఎల్లయ్య గౌడ్, అశోక్ రెడ్డి, పిడమర్తి సైదులు, గోగుల శేఖర్ రెడ్డి, ధరావత్ రవీందర్ నాయక్, కొండా సైదులు,ఎలక చర్ల పెద్ద రాములు, ఒగ్గు రవి, పోదిల్లా రంగయ్య,మహిళ నాయకులు షేక్ హుస్సేన్, బొగ్గు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో అందరికీ సమాన ప్రాధాన్యత

నవతెలంగాణ-హుజూర్ నగర్



కొత్త,పాత తేడాలేకుండ పార్టీలో చేరిన వారందరికీ సమాన ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు బుధవారం వివిధ మండలాల నుండి సుమారు వందమంది పార్టీలో చేరగా వారందరికి ఆయన ఖండవులు కప్పి ఆహ్వానించారు .మేళ్లచెరువు మండలం గరిడేపల్లి మండలం సర్వారం నేరేడుచర్ల పట్టణానికి చెందిన ఎస్కే కాసిం ఐదో వార్డ్ కౌన్సిలర్ అలక సరిత మరి కొంత మంది పార్టీలో చేరారు సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పై అవగాహన

నవతెలంగాణ-తుంగతుర్తి



రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు కుల మత ప్రాంత వర్గ విభేదాలు రెచ్చగొట్టే విధంగా ఓటర్లను, మద్యం నగదు కానుకల పంపిణీ ద్వారా ప్రలోభాలకు గురి చేయవద్దని సూచించారు. ప్రచార సమయంలో ర్యాలీలు బహిరంగ సభల కోసం సంబంధిత అధికారుల అనుమతులు పొందాలన్నారు. అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ వాహనాలను ఎన్నికల సంబంధిత ఎలాంటి కార్యక్రమాలకు వినియోగించరాదన్నారు. ఈ సమావేశంలో డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్ గురించి ఈవీఎంల రాండమైజేషన్ గురించి వివరాలు తెలియజేసి ప్రతినిధుల అందరి సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ గోదాం తుంగతుర్తి పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ యాదగిరి రెడ్డి ,డిప్యూటీ తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్ మండల పరిధిలోని వివిధ పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీర్ వంగడంపై అవగాహన

నవతెలంగాణ-మునగాల

మండవ పరధిలో ని విజయ రాఘవాపురం గ్రామంలో బుధవారం మహింద్రా సీడ్స్ వారి ఆధ్వర్యంలో ఎంపీఆర్ 606 వరి వంగడం విత్తన ప్రయోజనాల గురించి రైతులకు అవగా హనా సదస్సు నిర్వహి ంచారు.ఈ సందర్భంగా గ్రామ రైతు జుట్టుకొండ రామారావు వ్యవసాయ క్షేత్రాన్ని రైతులకు చూపించారు.ఈ సం దర్భంగా మహీంద్రా సీడ్స్ సేల్స్ ఆఫీసర్ సురేందర్ మాట్లాడుతూ 606 సన్న రకం విత్తనం రైతాంగానికి అధిక దిగుబడులు అందిస్తుందని చెప్పారు. రాబోయే సరికొత్త వంగడాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ బాలరాజు, పవన్, స్థానిక మహీంద్రా సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ కనకదుర్గ ట్రేడర్స్ నిర్వాహకులు చలసాని ప్రసాద్‌పాల్గొన్నారు.


బీఆర్ఎస్ యూత్ కమిటీల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- పాలకీడు



మండలంలోని జాన్ పహాడ్ ఫంక్షన్ హాల్లో 22 గ్రామాల బూత్ కమిటీ సభ్యులతో, టిఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి సమావేశం అయ్యారు. గ్రామంలో ఓటర్లను కలవడంలో, తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించి ఓటు అడగాలని కోరారు. కెసిఆర్ ప్రకటించిన కొత్త మేనిఫెస్టోని ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మిర్యాలగూడ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మండల అధ్యక్షుడు కిష్టపాటి అంజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, దుర్గారావు, దేవి రెడ్డి వెంకట్ రెడ్డి, మండల ఎన్నికల ఇన్చార్జి నవీన్ నాయక్, కార్మిక విభాగం అధ్యక్షుడు కత్తి దానయ్య, ఎక్స్ ఎంపీటీసీ మంద నాగయ్య, యూత్ నాయకులు వీరారెడ్డి, సతీష్, ఆయా గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లను కోల్పోయిన వారికి ఇండ్లు కేటాయిస్తాం



- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవ తెలంగాణ-హుజూర్‌నగర్

రోడ్డు వెడల్పులో భాగంగా ఇండ్లను కోల్పోయిన వారికి, ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లను కేటాయిస్తామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డు 24 వ వార్డులో చింతల బజార్లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోనూ పట్టణంలోనూ ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయాలకు ప్రలోభాలకు పేదలు అయోమయం కావద్దన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన వారికి ఓటు వేసి గెలిపించాలన్నారు. సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత గత తొమ్మిది సంవత్సరాలలో 70 ఏళ్లలో జరిగిన అభివృద్ధి తెలంగాణలో జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త యుద్ధంలో సైనికుడు మాదిరిగా పోరాటం చేసి తిరిగి మూడోసారి బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్ష కార్యదర్శులు చిట్యాల అమర్నాథరెడ్డి బెల్లంకొండ అమర్ తండు సాయిరాం గౌడ్ సోమగాన్ని ప్రదీప్ కౌన్సిలర్ జక్కుల సంబయ్య విలువల గోపీనాథ్ రెడ్డి సైదులు బి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా



నవతెలంగాణ -కోదాడరూరల్

ద్వితీయ శ్రేణి నాయకులకు బీఆర్ఎస్‌లో సముచిత స్థానం కల్పించకపోగా పార్టీలో చేసిన అవమానాలు భరించలేక కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ వార్డు కౌన్సిలర్ కేఎల్ ఎన్ ప్రసాద్ బీఆర్ఎస్ పార్టీకి బుధవారం రాజీనామా చేశారు. బీసీ వర్గానికి చెందిన నాయకుడు రాజీనామా చేయడంతో నియోజకవర్గంలో పెద్ద చర్చగా మారింది. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2015 సంవత్సరంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు తనకు నామినేటెడ్ పోస్టు ఇస్తానని చెప్పడంతో పార్టీలో చేరానని అన్నారు. అప్పటినుండి పార్టీ అభివృద్ధికి ఎన్నలేని కృషి చేశానని, కౌన్సిలర్స్ అసోసియేషన్ స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీల్లో ఉన్న కౌన్సిలర్ని డిఆర్ఎస్ పార్టీలో చేర్పించానని అన్నారు. కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా అనేక నియోజకవర్గాలలో గౌడ కులస్తులను టిఆర్ఎస్ పార్టీలో చేర్పించి పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషిచేశానని 2018 ఎన్నికలలో అనేక నియోజకవర్గాలలో ముఖ్యంగా కోదాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అని గెలిపించడంలో ఎనలేని కృషి జరిపినానని అన్నారు స్థానిక సంస్థలలో వివిధ మండలాలలో ఇన్చార్జిగా ఉండి పార్టీ అభివృద్ధికి కృషి జరిపినానని కానీ అప్పటినుండి ఇప్పటివరకు నాకు ఎలాంటి పదవి లభించలేదు ఏ విధంగా కూడా పార్టీ నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి ఫలితములు లభించలేదని కావున తీవ్ర మనస్తాపతో ఓపిక నశించి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి కేఎల్ఎన్ ప్రసాద్‌ని ఆయన నివాసంలో కలిశారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని ఆమె ఇచ్చారు. దీంతో సుమారు 500 మందితో త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

కరెన్సీనోట్లు విదేశీడాలర్లతో కనకదుర్గమ్మకు ప్రత్యేక అలంకరణ

నవతెలంగాణ -హుజూర్‌నగర్

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కనకదుర్గమ్మ దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు అమ్మవారి దర్శనమిచ్చారు కరెన్సీ నోట్లతో విదేశీ డాలర్లతో కనకదుర్గమును ప్రత్యేకంగా ఆలయ పూజారి నరహర నాధుని రంగభట్టాచార్యులు అలంకరించారు వచ్చి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బాచి మంచి కొండయ్య పాల్గొన్నారు.

మనస్థాపానికి గురై వ్యక్తి మృతి

నవతెలంగాణ-పెన్ పహాడ్

వివాహం జరగలేదని మనస్థాపానికి గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లింగాల గ్రామంలో సోమవారం చోటు చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఏఎస్ఐ ధారా వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తడకమల్ల మధుకుమార్(53) పెండ్లి కాక, వయసు గడిచిపోయి ఒంటరి జీవితంపై విసుగు చెంది మనస్థాపంతో సోమవారం రాత్రి ఉరి వేసుకుని మరణించినట్లు తెలిపారు. కాగా మృతుడికి ఇద్దరు అన్నలు, ముగ్గురు అక్కలు ఉండగా, అన్న యాదగిరి లక్ష్మీనరసింహారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

' ప్రజాబంధు ప్రవేశపెట్టాలి '

నవతెలంగాణ-పెన్ పహాడ్

దళిత బంధు, బీసీ బందు, గిరిజన బందు, మైనారిటీ బందు వంటి పథకాలను బొంద పెట్టి ప్రజాబంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనంజయ నాయుడు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన పార్టీ మండల ముఖ్యుల సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు యల్లబోయిన సింహాద్రి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు, శ్రీను, వై నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

యాదాద్రి భువనగిరి

గురువారం | అక్టోబర్ 19, 2023 | www.navatelangana.com

తనిఖీల్లో పట్టుబడిన రూ.2.16 లక్షలు



నవతెలంగాణ-గుండాల

ఎన్నికల కోడ్ అమలులో భాగంగా మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం మోత్కూరు, గుండాల మార్గంలో పోలీసులు చేపట్టిన తనిఖీల్లో నలుగురు వ్యక్తుల నుండి రూ.2.16 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ డి యాకన్న తెలిపారు.మంగళవారం రాత్రి భూక్యా తులసీరామ్ వద్ద రూ.55 వేలు బుధవారం ఉదయం అనిశెట్టి అమరనాథ్ వద్ద రూ.59 వేల 500,మంచన హరీష్ కుమార్ వద్ద రూ.50 వేల 500,ఏదునూరి అబ్బసాయిలు వద్ద రూ.51 వేలకి సంబంధించిన నగదుకి సరైన ఆధారాలు చూపకపోవడంతో స్వాధీనం చేసుకున్న నగదును భువనగిరి డీటీఓ వద్ద జమ చేయనున్నట్లు ఎస్ఐ డి యాకన్న తెలిపారు.

100 ఓట్లకు ఒకరు బాధ్యత వహించాలి

- ఎమ్మెల్యే గొంగిడి సునీత



నవతెలంగాణ-ఆలేరు టౌన్

100 ఓట్లకు ఒక ప్రతినిధి (నాయకుడు) బాధ్యత వహించాలని ఆలేరు శాసనసభ్యురాలు, రాష్ట్ర ప్రభుత్వ విప్పు గొంగిడి. సునీత మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తలను కోరారు. ఆలేరు మండల బాధ్యుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వస్పరి . శంకరయ్య , ఆలేరు పట్టణ అధ్యక్షులు, పుట్ట. మల్లేష్, 9వ వార్డు కౌన్సిలర్, మోర్తల.సునీత రమణ రెడ్డి, 10 వ వార్డు కౌన్సిలర్, కందుల. శ్రీకాంత్, గుండ్ల గూడెం గ్రామ సర్పంచ్, ఎసి రెడ్డి.మహేందర్ రెడ్డి, తూర్పు గుడెం సర్పంచ్, శ్రీశైలం, మంతపురి మాజీ సర్పంచ్ కందుల. శంకర్, సీసా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నియోజకవర్గం లో ఎన్నికలు పురస్కరించుకొని ఎన్నికల ప్రవర్తన నియమావళి పై ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, ఆయా పార్టీల సభ్యులకు అవగాహన కల్పించారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయం ,ఆలేరు యందు రిటర్నింగ్ అధికారి - 97 చే రాజకీయ పార్టీల సభ్యులువ అడగగా , పలు ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నామినేషన్లు ఏ విధంగా వేయాలి, ఎలాంటి పత్రాలు జతపరచాలి, అభ్యర్థుల ప్రచార వాహనాల అనుమతులు, సభల అనుమతులు, సివిజిల్ గురించి సవివరంగా తెలిపారు. ఈ సమావేశంలో డిఎల్పిఓ యాదగిరి, నియోజకవర్గ మండల, తాసిల్దారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

రేపటి నుంచి ధాన్యం కొనుగోళ్లు

నవతెలంగాణ-భువనగిరి రూరల్



ధాన్యం కొనుగోళ్ళు ఈనెల 20వ తేదీ నుండి ప్రారంభించాలని అందుకోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఏ భాస్కర రావు అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు ఆయన తన చాంబర్లో ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యులతో సమావేశమై కొనుగోలు ఏర్పాట్లపై సమీక్షించారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని బస్తాలు, తేమ యంత్రాలు, టెంట్లు, టార్పాలిన్లతో సిద్ధం కావాలని, మంచినీరు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో 312 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, 3 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేయడం జరిగిందని, కొనుగోలుకు సంబంధించి అవసరాన్ని బట్టి కొనుగోలు కేంద్రాలను పెంచుకుంటూ పోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలను నిర్దేశించాలని, రైతులకు సరైన అవగాహన కల్పించాలని, రవాణా ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. అంతకు అదనపు కలెక్టర్ పోచంపల్లి, బొమ్మలరామారం మండలం జూలూరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.

ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాలి

నవతెలంగాణ-వలిగొండ

ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 15 రోజులుగా రైతులు మార్కెట్లలో ధాన్యం తెచ్చి పోస్తున్నప్పటికీ ప్రభుత్వం కొనుగోళ్లను ప్రారంభించకపోవడంతో రైతులు బయట ప్రైవేటు వ్యక్తులకు విక్రయించుకుంటున్నారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,సిపిఎం పట్టణ నాయకులు కవిడే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

నవతెలంగాణ-వలిగొండ

వలిగొండ మండల కేంద్రానికి చెందిన బత్తిని నగేష్‌ను వలిగొండ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమిస్తూ బుధవారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ నియామక పత్రాన్ని అందజేశారు. తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, అదేవిధంగా ఎలిమినేటి సురేష్‌కు, అవేష్ సిష్టికి, ఇతర కాంగ్రెస్ నాయకులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా కుందారపు శివను ఎంపిక చేశారు. శివ మాట్లాడుతూ.. తన నియమాకానికి సహకరించినటువంటి భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు గారికి మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పోతంశెట్టి వెంకటేశ్వర్లు గారికి ఎలిమినేట్ సురేష్ గారికి భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

డాక్టర్ సుధీర్,శ్వేతప్రియాంక దంపతులకు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 13వ వార్డు రామ్‌నగర్‌లో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం డాక్టర్ మూల సుధీర్-శ్వేతప్రియాంక దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. అనంతరం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ మూల సుధీర్-శ్వేతప్రియాంక దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సుల్తాన్ రాజు, పోలోజు శ్రీధర్‌బాబు, చేయూత ఫౌండేషన్ ఛైర్మన్ ఆలె చిరంజీవి, గౌరవ అధ్యక్షులు తొర్పునూరి నర్సింహగౌడ్, మార్గం స్వామియాదవ్, నర్సింహ, బుడ్డ సురేశ్, పరమేశ్, తొర్పునూరి లింగస్వామిగౌడ్ పాల్గొన్నారు.

‘నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచాడు’

- ఈ సారి ఎన్నికల్లో చిరుమర్తికి తగిన బుద్ధి చెప్పాలి
- కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా నిరంతరం అందుబాటులో ఉంటా
- రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం
- పట్టణ కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-రామన్నపేట

గత ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడి చిరుమర్తి లింగయ్యను ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. గెలిపించిన కార్యకర్తలను, నాయకులను నట్టేట ముంచారని అలాంటి నాయకునికి ఈ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీల కు చెందిన 300 మంది కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వేముల వీరేశం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం జిపి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రామన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాత కొత్త అనే తేడా లేకుండా అందరూ సమన్వయంతో కలిసిమెలిసి పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన సూచించారు ప్రతి కార్యకర్త యొక్క ఆత్మ గౌరవాన్ని కాపాడడంతో పాటు కంటికి రెప్పలా చూసుకుంటానని ఆయన తెలిపారు. ఈ సమయంలోనైనా ఏ ఆపద వచ్చినా నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. ఎలాంటి అధైర్యానికి గురికాకుండా మనోధయంతో ముందుకు సాగాలన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే, ఆయన అనుచరుల మూలంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అనేక ఇబ్బందులకు, కష్టాలకు గురయ్యారని వాటన్నిటికీ చరమగీతం పాడడానికి కార్యకర్తలందరూ కసిగా కృషిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్ర అధిష్ఠానం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని ఆయన సూచించారు. ప్రజలను అయోమయానికి గురిచేయడానికే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను బిఆర్ఎస్ పార్టీ కాపీ కొట్టిందని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మంచిరాజు శరత్ చందర్, సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, రామన్నపేట సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, మిర్యాల మల్లేష్, ఎండి జమీరుద్దీన్ ఎంపిటిసి రేహాన్ మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు, మాజీ ఎంపీటీసీలు సాల్వేరు రోజా లింగం, వనం నరసింహ, గోదాసు సుగ్రీవులు, రామిణి అంజయ్య, ఎండి జాని, చంద్రగిరి నరసింహ, వనం భిక్షం, మోటే బక్కులు, మేడి శంకర్, ఎంఏ మజీద్, బట్టే కృష్ణమూర్తి, గోదాసు భాస్కర్, ఎండి అక్రమ్, జిల్లా వెంకటేష్, తదితరులున్నారు.

గొంగిడి సునీతను గెలిపించాలి: బూడిద భిక్షమయ్య

నవతెలంగాణ-ఆలేరు టౌను

ఆలేరు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్యగౌడ్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి బుధవారం బూడిద భిక్షమయ్యను పారుపల్లిలోని అతని నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ మంత్రి కేసీఆర్‌ని మూడవసారి ముఖ్యమంత్రిగా చేసి హ్యాట్రిక్ సాధించాలన్నారు. వెంకట్ రెడ్డికి నల్లగొండ ప్రజల చేతిలో ఓటమి తప్పదని హెచ్చరించారు. భువనగిరి పార్లమెంటు సభ్యుడిగా చేసిన అభివృద్ధి ఏంటో వివరించేందుకు బహిరంగ చర్చకు ప్రజల ముందుకు రావాలన్నారు.

వస్త్రాని ఉమెన్స్‌వేర్ ప్రారంభించిన గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఆలేరు పట్టణంలో బహదూర్ పేట రోడ్డులో రచ్చ కిష్టయ్య వస్త్రానీ ఉమెన్స్ వేర్ వస్త్ర దుకాణాన్ని , ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబి అధ్యక్షులు, టేస్కాబ్ వైస్ చైర్మన్, గొంగిడి. మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు పుట్ట.మల్లేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, కుండే సంపత్, బిఆర్ఎస్ సభ్యులు, దయ్యాల సంపత్, వస్పరి శివకుమార్, జూకంటి ఉప్పలయ్య, ఆలేటి అనిల్, జింకల భరత్, ఎండి మహమూద్ పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జ్యోతి తన తండ్రి దాసరి నందం జ్ఞాపకార్థం ఆరోగ్య కేంద్రంలోని ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు బతుకమ్మ పండుగ సందర్భంగా బుధవారం చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ లు శోభారాణి, అనిత, సంధ్య, ఆశా కార్యకర్తలు, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి విభాగం సెక్రెటరీ జనరల్‌గా జహంగీర్

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు నియోజకవర్గ విద్యార్థి విభాగం సెక్రెటరీ జనరల్గా, ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామానికి చెందిన బండా జహంగీర్ బుధవారం ఎన్నికయ్యారు. ఆలేరు నియోజకవర్గస్థాయి సమావేశంలో బిఆర్ఎస్వి నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి. మహేందర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.

బీర్ల ఐలయ్య సతీమణి ప్రచారం



నవతెలంగాణ-యాదగిరి గుట్ట

యాదగిరిగుట్ట మున్సిపాలిటీ రెండవ వార్డ్ మూడో వార్డు లలో ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ను గెలిపించాలని ఆయన సతీమణి బీర్లఅనిత గడప గడప తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ ల గురించి ప్రతి ఒక్కరికి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలి అనే దాని గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ బరిగే రామ్ చందర్ ఆకుల గణేష్ గుడ్ల నరేష్ కుమార్ సయ్యద్ మహమ్మద్ బూడిద మధు మోత్కుపల్లి నవీన్ కుమార్ బరిగే రాము మరియు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కృషి పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కృషి పట్టుదలతో నేటి విద్యార్థులు ఉన్నత శిఖరాల అధిరోహించాలని శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్, విద్యావేత్త బండిరాజుల. శంకర్ అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం(విఆర్) వెంకటరమణ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్ డే వేడుకలు బుధవారం కళాశాల ప్రిన్సిపల్ నాళం.అయ్యప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్, కటకం. వెంకట రామయ్య ,ఆత్మీయ అతిధి మాజీ సింగిల్ విండో చైర్మన్ , మొరిగాడి.చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ ఉప్పలి. రాజు, అధ్యాపకులు పరుషరాములు,మానస, భాస్కర్,మధుసూధన్,వీరాచారి, సునంద, కమలాకర్, క్రిష్ణ, ఉప్పాచారీ, రమేష్, జ్యోతి, ఇందిర, సింధు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న గణేష్

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

అంబేద్కర్ నేషనల్ అవార్డు ఢిల్లీలో జరిగిన ఆలిండియా బహుజన రైటర్స్ నాలుగవ నేషనల్ కార్పొరేషన్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ జాతీయ ప్రధాన కార్యదర్శి సుబ్రమణి ఎన్ చేతుల మీదుగా అవార్డు మీసాల గణేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రత్యేక ప్రజా ఉద్యమకారులకు సంఘ సేవకులకు కవులకు రచయితలకు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులు అందజేస్తున్నట్లు తెలియజేశారు.

‘కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యం’



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

భువనగిరి కిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే మన అందరి లక్ష్యయ్య మని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని జూలూరు రామలింగంపల్లి ఇంద్రియాల శివారెడ్డి గూడెం గ్రామాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేశం సామ మధుసూదన్ రెడ్డి సామ మోహన్ రెడ్డి మర్రి నర్సింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగులు నీతి నిజాయితీతో పని చేయాలి

- అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి రెడ్డి వెంకట్ రెడ్డి
- వాత్సల్య డిఫెన్స్ అకాడమీ కాలేజీలో ఆర్మీ సక్సెస్ మీట్



నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఆర్మీలో ఉద్యోగం పొందిన యువకులు సమాజానికి తమ వంతు సేవ చేస్తూ నీతి నిజాయితీతో సేవ చేయాలని క్రమశిక్షణతో తమ విధులు నిర్వర్తించాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలో వాత్సల్య డిఫెన్స్ అకాడమీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఆర్మీ సక్సెస్ మీట్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా క్రీడల జిల్లా అధికారి కే. ధనుంజయలు వాత్సల్య కళాశాల యజమానులు దారి పెల్లి నవీన్ కుమార్ ప్రవీణ కుమార్ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడారు. ఆర్మీ లో ఉద్యోగాలు పొందడానికి మొదటినుండి శిక్షణ పొందాలని కోరారు. జిల్లా యువజన క్రీడల అధికారి ధనుంజయ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగాలు రావడం చాలా కష్టంగా ఉందన్నారు. ఆర్మీలో ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉన్నాయని వాటిని సాధించడానికి వాత్సల్య లాంటి కళాశాలలో చేరి శిక్షణ పొందాలని కోరారు. వాత్సల్య కళాశాల విద్యార్థులు 38 మంది ఉద్యోగాలు పొందడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ క్లబ్ ప్రెసిడెంట్ సిలివేరు సైదులు , వాత్సల్య డిఫెన్స్ అకాడమీ నిర్వాహకులు , కోచ్ నగేష్, మల్లారెడ్డి లు పాల్గొన్నారు. ఎలక్షన్ కోడ్ తో స్వర్ణకారులు ఇబ్బందులు నవ తెలంగాణ భువనగిరి అసెంబ్లీ ఎన్నికల కోడ్ తో స్వర్ణకార వృత్తి కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వము అధికారులు కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలా చారి విజ్ఞప్తి చేశారు బుధవారం జిల్లా స్వర్ణకార సంఘం కార్యవర్గ సమావేశం విశ్వకర్మ భవనంలో నిర్వహించారు. అధికారులు స్పందించి స్వర్ణకార కార్మికులకు వ్యాపారస్తులకు వెసులుబాటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునాథ్ జిల్లా ఉపాధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్ జిల్లా కోశాధికారి తంగళ్లపల్లి గిరిధరచారి మరియు జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులు కీసరి శ్రీకాంత్ కొల్లోజు రఘు బేతోజు సత్యనారాయణ శాస్త్రి దేవేంద్ర చారి శ్రీనివాసచారి వెంకటనారాయణ చారి సిద్దిరాజు చారి పాల్గొన్నారు.

శ్రీ గాయత్రి విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ గాయత్రి విద్యాసంస్థల్లో విద్యార్థినులు బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రకరకాల రంగురంగుల పూలతో బతకమ్మలను పేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటపాటలు ఆడిపాడారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ బండారు మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డి మాట్లాడారు. కళాశాలలో బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థినులు రంగురంగుల రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆహ్లాదకర పండుగ వాతావరణం తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చెన్నగాని అంజనేయులు, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ ఆదినారాయణ, అధ్యాపకులు అనంతచారి, హరికిషన్, సంతోష, శ్రీను, తిరుమలేశ్, జ్యోతి, అనూష, సంధ్య, ప్రమిద, దయాకర్, శేఖర్, సుధాకర్, కార్తీక్, పరుశరామ్, గోపాల్, కృష్ణచైతన్య, పరమేశ్, వెంకటేశ్, ప్రదీప్‌రెడ్డి, మల్లికార్జున్, భాగ్య, హసీనా పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు నగదు బహుమతులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



దసరా పండుగను పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఈనెల 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు బహుమతులను అందించనున్నట్లు యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బందారపు శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 11 రీజియన్లలో ఒక్కొక్క రీజియన్ కు 10 మందికి (5 మంది మహిళలు 5 మంది పురుషులు) చొప్పున 110 మంది ప్రయాణికులకు ఒక్కొక్కరికి 9,990/- చొప్పున, మొత్తం 10,98,900/- రూపాయలను నగదు బహుమతులుగా అందించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి బస్ స్టేషన్ లో మహిళల కొరకు ఒక గిఫ్ట్ బాక్స్ ,పురుషుల కొరకు ఒక గిఫ్ట్ బాక్స్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రయాణం పూర్తిచేసిన అనంతరం ప్రయాణికులు తమ టికెట్ వెనుకవైపు పేరు, ఫోన్ నెంబర్ చిరునామా రాసి వారికి కేటాయించిన గిఫ్ట్ బాక్స్ నందు వేయాలని ఆయన కోరారు. నవంబర్ నెలలో ప్రతి రీజియన్ నందు ప్రయాణికుల సమక్షంలో డ్రా తీసి నగదు బహుమతులు గెలిచిన ప్రయాణికులకు బహుమతులు అందజేస్తామన్నారు. యాదగిరిగుట్ట డిపో పరిధిలో గల భువనగిరి, యాదగిరిగుట్ట, యాదాద్రి బస్ స్టేషన్లో గిఫ్ట్ బాక్స్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. యాదగిరిగుట్టకు వచ్చే భక్తులు,ప్రయాణికులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

‘నిరుద్యోగులను బీఆర్ఎస్ మోసం చేస్తోంది’

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తోందని, బీఆర్ఎస్ ఎన్నికల ముసాయిదాలో నిరుద్యోగులు, విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర పిలుపునిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశం యాదగిరిగుట్ట లోని సీపీఐ కార్యాలయంలో బుధవారం ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర మాట్లాడారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలను విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు చెక్క వెంకటేష్, ఉప్పల ముత్యాలు, సీపీఐయాదగిరిగుట్ట మండల కార్యదర్శి జిల్లా జానకి రాములుఏ ఐ వై ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు ఎండీ. నయీమ్, బత్తుల శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంబాల వెంకటేష్, బత్తిని నరేష్, సుద్దాల సాయి, శ్రీకాంత్ బెల్లి, పి.మహేష్, శేఖర్, రాజు, నర్సింహ, కిరణ్, హరీష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంపై హైకోర్టు స్టే

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని రాయగిరి గ్రామం నుంచి సుమారు 15 కిలోమీటర్ల మేర రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణానికి సంబంధించిన పనులపై హైకోర్టు మూడవసారి స్టే విధించినట్లు రైతులు అనిల్ తెలిపారు. మొదటగా ఆగస్టులో నాలుగు వారాలు స్టే విధించగా, సెప్టెంబర్ లో మరొకసారి, మూడవసారి ప్రభుత్వం తరఫున న్యాయాధి సరైన వాదనలు వినిపించకపోవడంతో స్టే విధించినట్లు తెలిపారు. సందర్భంగా భావిత రైతులు మాట్లాడుతూ హైకోర్టు తమకు న్యాయం చేస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికలలో రైతులకు న్యాయం చేసే వారికి మద్దతు ఉంటుందన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే గెలుపు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ దే గెలుపు, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ రెండవ వార్డ్, మూడో వార్డు లలో బుధవారం, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత గడప గడప తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ ల గురించి ప్రతి ఒక్కరికి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలి అనే దాని గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, బరిగే రామ్ చందర్, ఆకుల గణేష్, గుడ్ల నరేష్ కుమార్, సయ్యద్ మహమ్మద్, బూడిద మధు, మోత్కుపల్లి నవీన్ కుమార్, బరిగే రాము, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధభేరి బహిరంగ సభ విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాదిగల హక్కుల సాధన కొరకు నవంబర్ ఐదవ తేదీన హైదరాబాదులో ఇందిరా పార్కు వద్ద నవంబర్ ఐదో తేదీన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎం ఎస్ఎఫ్, రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు. వెంకటేష్ అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం విజయవంతం కోరుతూ కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గెదపాక మల్లేష్, సురేష్, రాజు, యాదగిరి, సుధాకర్, వినయ్, మధు, సంతోష్, నరేష్, పవన్, వీరేందర్, వీరేష్, అజయ్, ఆంజనేయులు, శివ పాల్గొన్నారు.

ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవ తెలంగాణ -నార్కట్‌పల్లి

మండల పరిధిలోని జువ్వి గూడెం గ్రామంలో బుధవారం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంను మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరి ప్రసాద్, ఏపీఎం డి. మైసేశ్వరరావు ప్రారంభించారు. గ్రామ సంఘం అధ్యక్షులు అండాలు, సిసిఎస్ జ్యోతి, మున్ని, రమాదేవి, ఏఈఓ విష్ణువర్ధన్ రెడ్డి, , వి ఓ ఏ పద్మ రైతు లు పాల్గొన్నారు.

కెఎల్‌ఎన్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేఎల్‌ఎన్ కళాశాలలో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలతో తీరక్క పూలతో బతుకమ్మలను పేర్చి కోలాటాలతో ఆటపాటలతో సంబరాలు జరిపారు ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు హనుమంత రెడ్డి, నరేందర్ రెడ్డి, పి ఎల్ ఎస్ రెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మానవాళికి ఎర్ర జెండా దిక్సూచిగా నిలిచింది

- దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమే
- దోపిడీ, పీడన, ఉన్నంతకాలం కమ్యూనిజం అజేయం
- సీపీఐ(ఎం) జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల్లో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రపంచ మానవాళికి విముక్తిమార్గం చూయించింది ఎర్ర జెండా అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల భాగంగా రెండవ రోజు బుధవారం స్థానిక విగ్నేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన శిక్షణా తరగుతుల్లో భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర అనే క్లాసును బోధిస్తూ ఆయన మాట్లాడారు.ప్రపంచంలో దోపిడీ, పీడన, వివక్ష, అణచివేత ఉన్నంతకాలం కమ్యూనిజం అజెయం గా నిలుస్తుందన్నారు. దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమేనని అదే అంతిమ పరిష్కారం అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనని పేర్కొన్నారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని ఆపాలని డిమాండ్ చేశారు. ఇరు దేశాల ఘర్షణల మూలంగా వేలాదిమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. యుద్ధం ఇలాగే కొనసాగితే మరింత మరణ హెూమం జరుగుతుందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లోప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బీఆర్ఎస్ ను ఓడించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని కానీ కొత్త హామీలు మాత్రం ఇవ్వడం దుర్మార్గమైన చర్య అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారం లో కి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న నేటికీ కోటి ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన వాటాను వెంటనే ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తానుసారంగా ధరలను పెంచడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు చట్టాలు రద్దు చేయాలని రైతాంగం ఏడాది పాటు ఆందోళన ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ అధాని, అంబానీ లాంటి బడా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెడుతుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కుటుంబ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కెసిఆర్ నిజస్వరూపం తెలిసిన పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి ఇతర పార్టీలో చేరడం శుభ పరిణామం అన్నారు. రానున్న ఎన్నికల్లో వామపక్షాలు, కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తామన్నారు.

పార్టీ,ప్రజా సంఘాల నిర్మాణం...

పార్టీ జిల్లా శిక్షణ తరగతులలో భాగంగా మధ్యాహ్నం పార్టీ ప్రజా సంఘాల నిర్మాణం అనే క్లాసును రాష్ట్ర కమిటీ సభ్యులు పి. సోమయ్య బోధించారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్ గా జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి వ్యవహరించారు. ఈ శిక్షణ తరగతులలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాదివెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, బుర్రి శ్రీరాములు,పారేపల్లి శేఖర్ రావు, మట్టి పెళ్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల కార్యదర్శులు, గ్రామ శాఖ కార్యదర్శి లు ,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ ఆర్.వి కర్ణన్

నవతెలంగాణ-చండూరు



అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి కర్ణన్ సిబ్బందికి సూచించారు. బుధవారం ఆయన చండూరు లో పర్యటించారు. ముందుగా తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించారు. స్థానిక డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ పాయింట్, స్ట్రాంగ్ రూముల ఏర్పాటును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్డీవో కార్యాలయాన్ని , చౌరస్తాలో ని ప్రభుత్వ అతిథి గృహాన్ని సందర్శించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి ని అంతా పాటించాలన్నారు. పై అధికారుల నుంచి వచ్చే ఆదేశాలను ఎప్పటికప్పుడు అమలు చేయాలన్నారు. ఆయన వెంట రిటర్నింగ్ అధికారి దామోదర్ రావు , తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఎస్సై సురేష్ , ఎలక్షన్ డీటి దీపక్, పి.ఆర్ ఏ ఈ రమేష్, సిబ్బంది ఉన్నారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

- ఎస్పీ రాహుల్ హెగ్డే

నవతెలంగాణ-మునగాల



ఎన్నికల వేళ అల్లర్లకు పాల్పడితే ఎంత టి వారైనా చట్టపరమైన చర్యలు తీసు కోవటానికి వెనుకాడబోమని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే హెచ్చరించారు. ఎ న్నికల నిర్వహణ బద్రతా చర్యల్లో భా గంగా బుధవారం మునగాల పోలీసు స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పౌరులు ఎ న్నికల నియమావళి కి లోబడి నడుచు కోవాలి సూచించారు మండల పరిధిలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జర గకుండా మానిటరింగ్ చేయాలన్నారు. సమస్యలను సృష్టించే వారిని ఎన్నికల నియమావళి ప్రకారం ముందస్తు బైండో వర్ చేయాలన్నారు. గ్రామాలలో శాంతి యుత వాతావరణం ఉండేలా యువ తకు,పౌరులకు అవగాహన కల్పించాల ని ఆదేశించారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు నిత్యం పర్యటిస్తూ పరి స్థితులు అదుపులో ఉంచాలని ఎస్పీ చెప్పారు. ప్రజాస్వామ్య సమాజంలో ప్రతి ఒక్క పౌరుడు ఎన్నికల ప్రవర్తనా నీయమనిభందనలకు కట్టుబడి వుం డాలన్నారు.ఎవరైనా అల్లర్లు సృష్టించి నా గొడవలు ప్రేరేపించినా ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం ఎన్నికల ని ర్వహణకు సంభందించి ప్రణాళికను ఎ న్ఫోర్స్‌మెంట్ పనులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల కలకోవ.నా రాయణ గూడెం.జగన్నాధపురం. న ర్సింహులగూడెం.నేలమర్రి గ్రామాల చరిత్రను మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఆయన వెంట డీఎస్పీ ప్రకాష్, సీఐ వీర రాఘవులు, ఎస్ఐ లోకేష్, సిబ్బంది ఉన్నారు.

చింతలపాలెం:కృష్ణపట్టెపై నిఘా కట్టుదిట్టంగా వున్నదని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ చెక్ పోస్ట్ ల తనిఖీలలో భాగంగా మండల పరిధిలోగల దొండపాడు, బుగ్గమాదారం బల్లకట్టు, పులిచింతల ప్రాజెక్టు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర సరిహద్దు ఇంటిగ్రేటెడ్ పోలీస్ చెక్ పోస్ట్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ దృష్ట్యా సూర్యాపేట జిల్లాతో అంతరాష్ట్ర సరిహద్దు కలిగిన కృష్ణపట్టె కృష్ణానది తీరం వెంట అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టలను ఆరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సరిహద్దు రాష్ట్రం నుండి జిల్లాలోకి ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట డిఎస్పి ప్రకాష్, కోదాడ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ సైదిరెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

మాదిగ డిక్లరేషన్ ప్రకటించాలి

భువనగిరి: అన్ని రాజకీయ పార్టీలు మాదిగ డిక్లరేషన్ ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు చిలకమర్రి గణేష్ డిమాండ్ చేశారు బుధవారం స్థానిక జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వద్దకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమ నాయకులు భువనగిరి మండల ఇంచార్జ్ శ్రీ చింతల శంకర్ మాదిగ, బీబీనగర్ మండల ఇంచార్జ్ ఉట్ల యాదగిరి మాదిగ, పోచంపల్లి మండల ఇన్చార్జి గురు బుచ్చపతి మాదిగ, మహిళా నాయకురాల్లో సురూపంగా సుగుణ మాదిగ సిలువేరు జంగమ్మ మాదిగ కొండమడుగు అండాలు , పసినారి మనమ్మ , చౌటుప్పల్ మండల ఇన్చార్జి రాములు , చంద్రయ్య , సిల్వేరు అశోక్ మాదిగ ముదుగుల రామచంద్రు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు రాజీవ్ స్మారక ట్రస్టు అండ

నవతెలంగాణ-చౌటుప్పల్



కాంగ్రెస్‌పార్టీ నిరుపేద కుటుంబాలకు రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్టు అండగా ఉంటుందని ట్రస్టు కార్యదర్శి ఎమ్.ఎ.ఖయ్యూమ్ తెలిపారు. బుధవారం ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో ఏర్పాటుచేసిన 25వేల రూపాయలను చౌటుప్పల్ పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఎమ్‌డి.పర్విన్‌బేగం కూతురు వివాహానికి ఎమ్.ఎ.ఖయ్యూమ్ ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల నర్సింహా, అబ్బాస్ బేగం, ఎమ్‌డి.వసీమ్ పాల్గొన్నారు.

మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలంలోని మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో సుమారు 200 ల బైకుల ద్వారా మండలంలోని గ్రామాల్లో బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. మహేంద్ర యువసేన కమిటీలను పూర్తి చేసుకున్న సందర్భంగా రాజపేట నుండి గుట్ట వరకు కూడా ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా యువసేన మండల అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ మహేంద్ర యువసేన టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తుందని సేవా కార్యక్రమాలను కూడా మండలంలో నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్, ఎర్రగోగుల రాజు ,గజ్జల రాజు,భూపతి బాలరాజు, జె. జానకి రాములు ఎండి అజ్గర్, మహేందర్, తాడూరి రవి ,బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

మాచారం గ్రామంతో ఆత్మీయ అనుబంధం

- వట్టె జానయ్య యాదవ్ ను అలింగణం చేసుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల పరిధిలోని మాచవరం గ్రామస్తులతో ఎన్నో ఏండ్లుగా ఆత్మీయ అనుబంధం ఉందని బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని గ్రామం నుండి బుధవారం ఆయన ప్రారంభించారు. జానయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 రోజులు అజ్ఞాతంలో ఉన్న తాను నియోజక వర్గ ప్రజలకు తనపై గల ప్రేమా, ఆప్యాయతా, అనురాగాలను గుర్తు చేసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కొనసాగుతున్న నిరంకుశ పాలనకు చరమగీతం పాడాల్సిన రోజులు దగ్గరపడ్డాయని, దానికి మీ అందరి సహకారం కావాలని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గడీల పాలనకు బద్దలు కొట్టాలని బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి సూర్యాపేట వేదిక కావాలని ఆత్మీయులతో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జానయ్యను గ్రామస్తులు ఆత్మీయ ఆలింగనం చేసుకుని తమ బిడ్డకు తాము అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లింగానాయక్, బొబ్బయ్య, ఆవుల అంజయ్య, వల్లాల సైదులు, కుంభం వెంకన్న, సైదులు, బొల్లక లింగయ్య, జానయ్య, కోటేష్, లింగరాజు, సతీష్, మాచారం గ్రామప్రజలు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

నాగమ్మకు పరామర్శ

మండలంలోని చీదేళ్ల గ్రామానికి చెందిన పందుల నాగమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించిన బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ ఆమెను పరామర్శించి, అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

'ఆలేరులో బీఆర్ఎస్‌కి తిరుగులేదు'

బొమ్మలరామారం:ఆలేరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగు లేదని బొమ్మలరామారం ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మాపురం ప్యారారం సోలిపేట గ్రామాల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సింగల్ విండో ఛైర్మన్ బాల నరసింహ, జనరల్ సెక్రెటరీ గుర్రాల లక్ష్మారెడ్డి, సర్పంచులు గణేష్ రామ్ రెడ్డి బీరప్ప నవీన్ గౌడ్ లక్ష్మారెడ్డి సింగల్ విండో డైరెక్టర్ ఆంజనేయులు గొడుగు చంద్రమౌళి, సింహారెడ్డి, పాండు నాయక్ మహిళా నాయకురాలు స్వయంప్రభ పోశంరెడ్డి నారాయణరెడ్డి స్వామి నాయక్ మల్లారెడ్డి సురేందర్ రెడ్డి రమేష్ గౌడ్ రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సుంకిశాల వాసికి డాక్టరేట్ ప్రదానం

వలిగొండరూరల్ :మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన పైళ్ల నవీన్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్రానికి చెందిన స్పెక్ట్రోఫోటోమెట్రిక్ డిటెర్మినేషన్ ఆఫ్ డ్రగ్స్ అండ్ ఫార్మాసూటికల్స్ అనే అంశంపై ప్రయోగాత్మక పరిశీలన పూర్తిచేయడంతో వారికి డాక్టరేట్ ప్రదానం చేశారు.ప్రస్తుతం నవీన్ రెడ్డి మేడ్చల్ జిల్లాలో డిప్యూటీ తహశీల్దార్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.నవీన్ రెడ్డి డాక్టరేట్ పొందడంతో తోటి ఉద్యోగస్తులు,కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

దుర్గామాత గుడిలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ యాదగిరిగుట్ట రూరల్

యాదగిరి గుట్ట మండలం మల్లాపురం గ్రామంలో బుధవారం, కాంగ్రెస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎమ్మెల్యేగా గెలవాలని దుర్గామాత గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ కరపత్రాలు గడపగడపకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపురం మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ, ఎంపీటీసీ విజయ వీరయ్య, శిఖ అరవింద్ , గౌడ మల్లయ్య, కర్రె ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర తెలంగాణ సరిహద్దుల వద్ద తనిఖీ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ

అడవి దేవులపల్లి : ఎన్నికల నియమావళిలో భాగంగా ఆంధ్ర తెలంగాణ సరిహద్దుల వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్టుల బుధవారం ఎస్పీ అపూర్వ రావు తనిఖీ కేంద్రాన్ని పరిశీలించారు .జిల్లాలోని అడవి దేవుల పల్లి మండలం చిట్యాల గ్రామం నాగార్జున సాగర్ టెయిల్ పాండ్ వద్ద ఏర్పాటుచేసిన అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతగా వ్యవహరిస్తున్నారని,చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని అన్నారు. ఆమె వెంట డీఎస్పీ వెంకటగిరి సీఐ సత్యనారాయణ అడవిదేవులపల్లి ఎస్సై హరిబాబు చెక్ పోస్ట్ తనిఖీ ఎస్సై కృష్ణారెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.


బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ- భువనగిరి



పట్టణంలోని ఒకటో వార్డు 15వ వార్డు అర్బన్ కాలనీకి చెందిన 40 మంది యువకులు స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ లో బుధవారం చేరారు. అర్బన్ కాలనీ చిరకాల కోరిక వార్డుల అభివృద్ధి రహదారి సమస్య పరిష్కారం కావడంతో టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, ఇట్టబోయిన గోపాల్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కుశంగల రాజు, కడారి వినోద్, నాకోటి నాగేష్ పాల్గొన్నారు.

కారు దిగుతున్న నేతలు



- అభ్యర్థులకు క్యాడర్ ఝలక్
- కందువా మార్చుతున్న అసంతృప్తులు
- పుంజుకుంటున్న కాంగ్రెస్
- వామపక్షాల పొత్తుతో మరింత బలం

ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది రాజకీయ వేడెక్కింది. ప్రధానంగా గులాబీకి కంచుకోటగా మారిన ఈ నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బీటలు వేస్తుంది. జిల్లాలో పై చేయి సాధించాలని వ్యూహాలతో ముందుకెళ్తుంది. దీనికి తోడు వామపక్షాల బలం తోడు కావడంతో కాంగ్రెస్ గ్రాఫ్ రోజు రోజుకు పెరిగిపోతుంది. కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణతో అధికార బీఆర్ఎస్ పార్టీలో ఉన్న అసంతృప్తులు కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు. ఆయా నియోజకవర్గాల్లో గులాబీ పార్టీకి చెందిన ముఖ్య నేతలే పార్టీని వీడి హస్తం గూటికి చేరడంతో అధికార బీఆర్ఎస్ నేతల్లో అలజడి మొదలైంది. జరగబోయే అసెంబ్లీ ఎన్నికలో మెజార్టీ స్థానాలకు గెలుపొంది హస్తగతం అయ్యే అవకాశం కనిపిస్తుంది.

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అధికార బీఆర్ఎస్ పార్టీలో సిట్టింగ్ ఎమ్మెల్యేలను అభ్యర్థులుగా ప్రకటించడంతో ఆ పార్టీలో అసంతృప్తి పెరిగిపోయింది. సిట్టింగులకు టికెట్ ఇస్తే సహకరించమని ముందే తెలిసి చెప్పిన ఆ పార్టీ అధిష్టానం పట్టించుకోకపోవడంతో ఎలాగైనా ఆ నేతలను ఓడించాలని కిందిస్థాయి క్యాడర్ పార్టీని మారుతున్నారు. దీంతో గులాబీ పార్టీకి ఆదరణ కరవై కాంగ్రెస్ పార్టీ జిల్లాలో పుంజుకుంటుంది. నల్గొండ నియోజకవర్గంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోన రమేష్ తో పాటుమరో ఐదుగురు కౌన్సిలర్లు ప్రదీప్ నాయక్, సందీప్, భాస్కర్, ఖయ్యూం బేగ్, ఆసియా సుల్తానా భర్త బషీర్, తిప్పర్తి మండలం జంగారెడ్డిగూడెం ఎంపీటీసీ ముత్తినేని అనూష భర్త నాగేశ్వరరావు హైదరాబాదులో మంగళవారం ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

కోదాడ నియోజకవర్గంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు ఇంటికి నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి నేరుగా వెళ్లి పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై వ్యతిరేకతతోనే బీఆర్ఎస్ పార్టీలో కీలక నేతలైన వీరితోపాటు వివిధ మండలాలకు చెందిన ఎంపీపీలు ఆశ శ్రీకాంత్ రెడ్డి, చుండూరు వెంకటేశ్వరరావు, బండ్ల ప్రశాంతి కోటయ్య, జడ్పిటిసిలు పుల్లారావు, ఉమా శ్రీనివాస్, బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, గులాబీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని బాబు నలుగురు కౌన్సిలర్లు పలువురు సర్పంచులు ఉత్తంకుమార్ రెడ్డితో చర్చలు జరిపారు.

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు చెందిన మున్సిపల్ చైర్ పర్సన్ గెలి అర్చన రవి, కౌన్సిలర్లు భవాని,సతీష్, గాయత్రిలు ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరారు.

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో వలసలు పెరిగిపోయాయి. ఎమ్మెల్యే నోముల భగత్ పై అసంతృప్తితో హాలియా పాలిటీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేత ఎడమ కాలువ మాజీ వైస్ చైర్మెన్ మలిగిరెడ్డి లింగారెడ్డి సోమవారం మాజీ మంత్రి జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరుతోపాటు తిరుమలగిరి సాగర్ సర్పంచ్ శ్రావణ్ కుమార్ రెడ్డి నిడమనూరు మండల రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంకతి వెంకటరమణ తో పాటు పలు గ్రామాల కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. పెద్దవూర మండలంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కొట్టి రమేష్ వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు కాంగ్రెస్‌లో చేరారు. గుర్రంపొడు మండలంలోని జెడ్పీటీసీ గాలి సరిత భర్త గాలి రవికుమార్ తో పాటు పది గ్రామాల సర్పంచులు కాంగ్రెస్‌లో చేరారు.

నకిరేకల్ నియోజవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మూడు గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీ, ఇద్దరు సింగల్ విండో డైరెక్టర్లతోపాటు పలువురు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ఇటీవల వేముల వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

దేవరకొండలో అసంతృప్తులు

దేవరకొండలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్ర కుమార్ పై స్థానిక పార్టీ నేతలు గతంలో వ్యతిరేకించారు. ఆయన అభ్యర్థత్వాన్ని వ్యతిరేకిస్తూ ఆ పార్టీ అధిష్టానం వరకు వెళ్లి ఫిర్యాదు చేశారు. అభ్యర్థిని మార్చాలని లేకపోతే సహకరించమని తేల్చి చెప్పారు. అయినప్పటికీ అధిష్టానం రవీంద్ర కుమార్ నాయక్ టికెట్ కేటాయించడంతో అప్పటినుండి అసంతృప్తులు మిన్నకుండిపోయారు.

పుంజుకుంటున్న కాంగ్రెస్

గులాబీ మయంగా ఉన్న నల్గొండ జిల్లా ఆ పార్టీ రోజు రోజుకు బలహీనపడుతుంది. ప్రధానంగా అభ్యర్థులపై ఉన్న వ్యతిరేకత ఆ పార్టీకి నష్టం చేకూరుస్తుంది. దీన్ని అవకాశంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ అసంతృప్తులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్పించుకొని మరింతగా బలపడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా కెసిఆర్ పై ఉన్న వ్యతిరేకత కాంగ్రెస్ కొంత కలిసి వచ్చినప్పటికీ, సిట్టింగులపై ఉన్న వ్యతిరేకత మరింతగా కలిసి వచ్చింది. దీనితోడు ఉమ్మడి జిల్లాలో ప్రధాన బలంగా ఉన్న వామపక్షాలు సైతం కాంగ్రెస్‌కు మద్దతు ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ గ్రాఫ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. ప్రధానంగా నల్గొండ, కోదాడ, హుజూర్నగర్, నాగార్జునసాగర్, దేవరకొండ, మునుగోడు, నకిరేకల్ నియోజవర్గాలలో గెలుపు అవకాశాలు ఉన్నట్టు సర్వేలో తేలింది సూర్యాపేటలో దామోదర్ రెడ్డి టికెట్ ఇస్తే ఈసారి మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఓడిపోతారని ప్రచారం నడుస్తుంది అదేవిధంగా మిర్యాలగూడలో వామపక్షాలకు కేటాయిస్తే ఇక్కడ కూడా బీఆర్ఎస్ ఓడిపోయే అవకాశముంది. ఎన్నికల నాటికి మిగిలిన నియోజకవర్గాల్లో కూడా కాంగ్రెస్ పుంజుకొని పూర్తిగా హస్తగతం అయ్యే అవకాశం కనిపిస్తోంది.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: ఎమ్మెల్యే కూసుకుంట్ల

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మునుగోడు లో టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర గార్డెన్లో నిర్వహించిన టిఆర్ఎస్ మండల,గ్రామ శాఖల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకపోవాలన్నారు. ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని అనేక హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.ప్రతిపక్ష పార్టీలు పెట్టే ప్రలోభాలకు పార్టీ కార్యకర్తలు గురవకుండా కాపాడుకోవాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మరోమారు అధికారంలోకి వచ్చేందుకు ప్రతి కార్యకర్త ఓ సైనికుల్లాగా పని చేయాలన్నారు.పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణ గోసపోకుండా కాపాడుకునే బాధ్యత కార్యకర్తల పైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి,జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య, నాయకులు పాశం ఉపేందర్ రెడ్డి మన్నె ఇంద్రసేనారెడ్డి, పలు గ్రామాల సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

'బీర్ల ఐలయ్య గెలుపు ఖాయం'

నవతెలంగాణ-రాజాపేట



రానున్న శాసనసభ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పారుపల్లి నమిల, ,కుర్రారం, బూరుగుపల్లి గ్రామాలలో 6 గ్యారంటీ స్కీముల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. టిఆర్ఎస్ పార్టీ ప్రజాదరణ కోల్పోయిందని ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైందని, నీళ్ల నిధులు నియామకాలని ప్రజలను వంచిందని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పి మూడు లక్షల కుదించడం సిగ్గుచేటని తెలిపారు. రారన్న కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే ఆరు గ్యారెంటీస్ స్కీములను తూచ తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు భూపతి యాదగిరి జూకంటి వీరయ్య, మోటే బాల మల్లేశం, గౌరవ బక్కయ్య, కాలే నరసింహులు,సీతాల వీరయ్య రావుల బాలరాజు, నర్సింలు, కుమార్,కపిల్, కందుకూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గొంగడి సునీతపై ఆరోపణలు మానుకోవాలి



నవతెలంగాణ-బొమ్మలరామరం

ఎన్నికల ప్రచారంలో భాగంగా బొమ్మలరామారం మండలంలో పలు గ్రామాలు ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య నోటికొచ్చినట్టు మాట్లాడడం సరైన పద్ధతి కాదని. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోలగౌని వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గొంగడి సునీతపై ఆరోపణలు మానుకోవాలని, తస్మాత్ జాగ్రత్తని హెచ్చరించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య, ఆలేరు అభివృద్ధి ప్రదాత గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అబద్ధపు ఆరోపణలు చేయడము సిగ్గుచేటు, ముఖ్యమంత్రి కేసీఆర్ ను విమర్శించే స్థాయి కాదని,యాదాద్రి దేవాలయాన్ని ముఖ్యమంత్రి 2000 కోట్లతో అభివృద్ధి చేయగా యాదాద్రి అభివృద్ధిని చూపించి రియల్ ఎస్టేట్ చేసి సామాన్య స్థాయిలో ఉన్న ఐలయ్య స్పెక్ట్రా లో భూములు అమ్మించి, కోట్లు సంపాదించి అహంకారముతో మాట్లాడడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు.మండల లోజరిగిన అభివృద్ధిని చూడలేని బీర్ల ఐలయ్య తెలంగాణ ఏర్పడి ఈ తొమ్మిది ఏళ్లలో జరిగిన అభివృద్ధి గ్రామాలలో ఏ వ్యక్తిని అడిగిన చెప్తారు. ప్రతి ఊర్లో ప్రతి కుటుంబానికి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయని.మాయ మాటలు చెప్పి ఎంపీగా గెలుపొందిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గడిచిన నాలుగు సంవత్సరాలలో మండలానికి, ఆలేరు నియోజకవర్గానికి ఏమి అభివృద్ధి చేసినాడో బహిరంగ చర్చకు సిద్ధమని, బూటకపు మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి గెలిచిన ఎంపి చేసిన అభివృద్ధి గురించి దమ్ముంటే గ్రామాల్లో చెప్పండి 9 సంవత్సరాల లో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వందల కోట్ల రూపాయలు మండలంలో అభివృద్ధి పనులకు ఖర్చు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ బాల నరసయ్య ,సర్పంచులు మెడమెన గణేష్, బీరప్ప ,నవీన్, రామ్ రెడ్డి, సెక్రటరీ జనరల్ గుర్రాల లక్ష్మారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు కొండోజి ఆంజనేయులు ,గుండ్లపల్లి వెంకటేష్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, రమేష్ గౌడ్, పాండు నాయక్ , గ్రామ శాఖ అధ్యక్షులు ఉపేందర్, రాజు యాదవ్, చారి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలకు అపూర్వ స్పందన

నవతెలంగాణ-ఆలేరు టౌన్



కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు అపూర్వ స్పందన లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోంద్రజు. వెంకటేశ్వరరాజు, కోలనుపాక గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టం. విజయేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు నియోజకవర్గం లోని ఆలేరు మండలం కొలనుపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారెంటీలతో, తెలంగాణ ప్రజల జీవితాల సస్య శ్యామలం అవుతుందని చెప్పారు. 1. మహాలక్ష్మి మహిళలకు ప్రతినెల 2500 ఆర్టీసీ బస్సు ల్లో ఉచిత ప్రయాణం 500 కే గ్యాస్ సిలిండర్ 2. రైతు భరోసా ప్రతి ఏటా 15000 కౌలు రైతులకు , 12000 వ్యవసాయ కూలీలకు. వరి పంటకు 500 బోనస్ 3. గృహజ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్.4. ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఐదు లక్షలు ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం 5. చేయూత 4000 నెలవారి పింఛన్ పదిలక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా 5. యువ వికాసం విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ కార్డులతో ప్రత్యేక పూజలు చేసి గ్రామంలోని ప్రతి గడపగడపకు 6 గ్యారంటీల కార్డులు అందిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉచిత హామీలు వర్తిస్తాయని తెలియజేస్తు, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిర్లా అయిలన్న గారి బిర్లా ఫౌండేషన్ చేసిన సేవలను గుర్తించి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల ఎంపీపీ గంధమల్ల. అశోక్ , గ్రామ శాఖ, ఉపాధ్యక్షులు , వల్లెపు పరుశురాములు, ప్రధాన కార్యదర్శి. చాడరాజు, వార్డు సభ్యులు, ఆకుల.కరుణ రాజు, గాండ్ల మఠం.రాజశేఖర్ , అమృతం. బాలరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పోతురాజు. బలరాం, సొంటేం రాజు, దాసరి. రాజు ,నిలిగొండ. ఉప్పలయ్య, చిరబోయిన. జగతయ్య, రమేష్ , కిషన్, ఒగ్గు మల్లేష్ , యాట. ఉపేందర్, మంగళపల్లి శ్రీను, పార్వతి.లింగమూర్తి, వల్లపు. వెంకటేష్, గుండెల.రవి, కర్రే.సునీల్, గంధ మల్ల. కర్ణకర్, దాసరి. కృష్ణ, యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి. మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంధ మల్ల.నవీన్, యువజన నాయకులు, ఓర్స్ కళ్యాణ్, కాటం చింటూ, గంధ మల్ల. అశోక్, బొజ్జరాజు.రాజు , ఓర్సు సాయి, మామిడాల. ఈశ్వర్, గంధమల్ల కృష్ణ , అబ్బ సాని. బాలరాజు, అమృతం .సాయి, అయిల. సాయి , అంటగల్ల. భాను, తదితరులు పాల్గొన్నారు.

సివిజిల్ యాప్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- ఓటరు జాబితాలో డూప్లికేట్ మరణించిన వారి వివరాలపై ఆరా తీసిన కలెక్టర్ ..
- ఎన్నికల ఉల్లంఘన పై ఫొటో,వీడియో ద్వారా ఫిర్యాదు చేస్తే 100 నిమిషాలలో పరిష్కారం
- జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్



నవతెలంగాణ -మునుగోడు

సివిజిల్ ఆప్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అన్నారు. బుధవారం మునుగోడు తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిజిల్ యాప్ పై అవగాహన కలిగించాలని , అందుకు సంబంధించిన ఫ్లెక్సీ కార్యాలయం ముందు ఏర్పాటు చేయాలని సూచించారు. బీఎల్ఓలను సివిజిల్ యాప్ గురించి అడిగారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, డబ్బు ,మద్యం ,వస్తువులు పంపిణీపై ఫొటో, వీడియో ద్వారా ఫిర్యాదు చేస్తే 100 నిమిషాలలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితా లో డూప్లికేట్‌లు మరణించిన వారి తొలగింపు చేశారా అడిగి తెలుసుకున్నారు. పిడబ్ల్యూడి ఓటర్‌లు మార్కింగ్ చేయాలని అన్నారు. 80 ఏండ్లు దాటిన వారు,ఇంటి నుండి కదల లేని స్థితి వారు హెూం ఓటింగ్ అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు.వారికి సంబంధిత దర ఖాస్తు అందగా చేసి కలెక్ట్ చేయాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్‌డిఓ దామోదర రావు, తహసీల్దార్ ఉన్నారు.

స్ట్రాంగ్ రూముల పరిశీలన

- కౌంటింగ్ సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



స్ట్రాంగ్ రూములను కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు. బుధవారం సూర్యాపేట లోని మార్కెట్ యార్డ్ నందు గల నాలుగు నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే బికే, జిల్లా అదనప కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక ,ఏ వెంకటరెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ మెటీరియల్ స్వీకరణకు రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు, పోలింగ్ మెటీరియల్, పోలింగ్ బాక్సులు భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూములను పరిశీలించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. కౌంటింగ్ నిర్వహణకు విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి కౌంటింగ్ ఏజెంట్లకు ప్రవేశం, బారికేడింగ్, కౌంటింగ్ వచ్చు సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు, కౌంటింగ్ ఏజెంట్ల కు సంబంధించిన వాహనాల నిలుపుటకు పార్కింగ్ స్థలం, మీడియా రూమ్ ఏర్పాట్లపై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వీర బ్రహ్మచారి తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు డిఎస్పి నాగభూషణం రాములు డిఎం మార్కెటింగ్ శర్మ డిఎంసి సప్లై రంపతి ఎలక్షన్ సూపరెంటెంట్ శ్రీనివాసరాజు డిటి వేణు మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.రసంతంగా సాగుతున్న కబడ్డీ పోటీలు నవ తెలంగాణ మోతే దసరా పండుగ పురస్కరించుకొని మండల పరిధిలోని నామవరం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న కబడ్డీ ఆటలు రసవత్తంగా సాగుతున్నాయి లీగ్ మ్యాచ్ లోకి కల్లూరు నడిగూడెం వచ్చాయి ఈ కార్యక్రమంలో నిర్వాకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



నియోజకవర్గంలో త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ లోని క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఆయిల వెంకన్న గౌడ్, పశ్య వెంకటరెడ్డి, పులిచింతల వెంకటరెడ్డి, కుందారపు చంద్రం, జక్కుల శంబయ్య, అయిలసత్యనారాయణ, అయిల అంజయ్య, అయిల కాశయ్య రాతికింది ధనమ్మ, రాతికింది వీరస్వామి,బంట మల్లేష్, నరసింహారెడ్డి, ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, కస్తాల శ్రావణ్ కు మార్, తేజావత్ రాజా నాయక్, జక్కుల మల్లయ్య, ఎడవల్లి వీరబాబు, ఆదెర్ల శ్రీనివాస్ రెడ్డి, బంటు సైదులు, లచ్చి మల్ల నాగేశ్వరరావు, ఎస్.కె ఫరీద్ పాల్గొన్నారు.

'ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్‌కి లేదు'

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు నియోజకవర్గం లో ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ఎంపీగా కోమటిరెడ్డి.వెంకటరెడ్డి చేసిన అభివృద్ధి పనులు ఏంటో ప్రజలు నిలదీసి ప్రశ్నించాలన్నారు. పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ని అభివృద్ధిపై నిలదీయాలని కోరారు. ఐదు సంవత్సరాల కాలంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎక్కడ ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదన్నారు.ఆలేరు టిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు మొరిగాడి. వెంకటేష్ జన్మదిన వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ సమావేశంలో నర్మాక్స్, మదర్ డైరీ చైర్మన్ లింగాల. శ్రీకర్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ పోరెడ్డి. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ వస్పరి. శంకరయ్య, వైస్ చైర్మన్ , మొరిగాడి.మాధవి వెంకటేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్టా. మల్లేశం, కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఘనగాని. శంకర్, ఆర్టిఏ జిల్లా సభ్యులు పంతం. కృష్ణ, గొర్ల కాపర్ల సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి.నరసింహులు, మార్కెట్ డైరెక్టర్లు, కు%శీ%డే. సంపత్, పత్తి. వెంకటేష్, బిఆర్ఎస్ సభ్యులు డాక్టర్ ,చింతకింది . మురాహరి, జుకంటి. శంకర్,ఆంజనేయులు, వసుపరి.శివకుమార్, బోడ. మహేష్, కోనపురం. నాగరాజు,జుకంటి. ఉప్పలయ్య, బాలకిషన్, మహేశ్వరి, ఇందిరా, నరసింహులు, ఐలయ్య, మధు, సుజాత ,ఎ. లక్ష్మణ్, సత్తయ్య బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేసీఆర్ యువ సైన్యం ఏర్పాటు:

2000 మంది యువతతో కేసీఆర్ యువ సైన్యం ఏర్పాటు చేసినట్లు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి.మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 171 మందితో యువజన విభాగం ఏర్పాటు చేశామన్నారు. ఒక మందితో సోషల్ మీడియా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మొత్తం 350 మంది సభ్యులు రెండు విభాగాల్లో పని చేస్తారన్నారు. 25 రోజులుగా యువజన విభాగం,సోషల్ మీడియా, ఇతర విద్యార్థి విభాగం కోరకు కసరత్తు జరిగిందన్నారు. నియోజకవర్గం లోని 250 గ్రామాలలో 2000 మంది సభ్యులతో, కేసిఆర్ యువ సైన్యానికి ఒక రోజు దశాదిశా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మహేంద్ర యువసేన రాజపేట మండల కమిటీ, గ్రామ కమిటీలు, రాజపేట నుండి యాదగిరిగుట్ట



వరకు యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారన్నారు. అనంతరం కార్యనిర్వాక సమావేశం నిర్వహించారు. మహేంద్ర యువసేన అధ్యక్షులు రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించామన్నారు. అనంతరం ఆలేరు నియోజకవర్గంలోని ధర్మారెడ్డి గూడెం, కాంగ్రెస్ పార్టీకి చెందిన 150 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు అన్నారు. గ్రామ శాఖ కొమ్ము శీను, సిద్దులు, కొమ్ము కరుణాకర్, బేగంపేట నుండి 100 మంది కాంగ్రెస్ పార్టీకి అది నామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరారు అన్నారు. ఈ సమావేశంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, పోరెడ్డి శ్రీనివాస్, రాజపేట మండలం జ్వాలా సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వార్డ్ కౌన్సిలర్ కందుల శ్రీకాంత్, మజార్ పాల్గొన్నారు.